ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?


మూసాపేట కార్పొరేటర్ మహేందర్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

కూకట్‌పల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్‌కు రావాల్సిన నిధుల మంజూరులో జాప్యమెందుకు జరుగుతుందని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో మేయర్‌ను నిలదీస్తే కార్పొరేటర్లను బలవంతంగా అరెస్ట్ చేస్తారా అని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ మండిపడ్డారు. గురువారం జీహెచ్‌ఎంసీలో నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో పలు సమ్యలను లెవనెత్తారు. కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న నిధులను అన్ని డివిజన్లకు సమానంగా ఎందుకు పంచడం లేదని మేయర్‌ను బీజేపీ కార్పొరేటర్లు ప్రశ్నించారు. జీహెచ్‌ఎంసీ బడ్జెట్ కేవలం పత్రికలకే పరిమితమవుతున్నదని, ప్రజా సంక్షేమం కోసం ఖర్చుచేసే నిధులను ప్రజలకు కూడా వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాలను సమావేశంలో నిలదీసిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, సరూర్‌నగర్ కార్పొరేటర్ శ్రీవాణిలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాజీవ్‌గాంధీనగర్, అల్లాపూర్‌లో బండి పాదయాత్ర


అల్లాపూర్‌లో స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న బండి రమేష్

అల్లాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ గురువారం అల్లాపూర్ డివిజన్‌లోని రాజీవ్ గాంధీనగర్, సఫ్దర్ నగర్‌లలో పర్యటించారు. అక్కడి ముస్లిం గ్రేవ్ యార్డును పరిశీలించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచించామని తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి అడ్వకేట్ హుసేన్, కార్యకర్తలు దేవరింటి మస్తాన్ రెడ్డి, విఠల్ రెడ్డి, కనకయ్య, మోయినుద్దీన్, బర్కత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలకు సత్వరమే పరిష్కారం


ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలిస్తున్న ఏడీఈ మాణిక్యాలు, ఏఈలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సమస్యలకు సత్వర పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని టీజీఎస్పీడీసీఎల్ కేపీహెచ్‌బీ ఏడీఈ మాణిక్యాలు అన్నారు. ఈ మేరకు గురువారం కేపీహెచ్‌బీ నేతాజీ పార్కు, నాలుగోఫేజ్‌లో బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు. ఏఈలు భీమాలింగప్ప, బొనిగాల విజయప్రకాష్‌తో కలిసి ఏడీఈ స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజ్ బాక్స్, బుషింగ్ క్లాంప్స్ గుర్తించి వెంటనే మార్చినట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయాలకు కారణమైన స్తంభాల పైన క్రీపర్స్ కూడా తొలగించామన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు

కమలమ్మ కన్నుమూత

మమతా మెడికల్ కాలేజీకి పార్థివ దేహం అందజేసిన కుటుంబ సభ్యులు



మియాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సమైక్య కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలు, నిజాం వ్యతిరేక తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కొండకింది కమలమ్మ (90) పార్థీవ దేహాన్ని ఆమె కుటుంబ సభ్యులు వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం మమతా మెడికల్ కాలేజీకి అప్పగించారు. కమలమ్మ నల్గొండ జిల్లా నేటి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నాముల గ్రామంలో జన్మించారు. ఆమెకు శోభనాద్రిపురం వాస్తవ్యులు కొండకింది శ్రీనివాసరెడ్డితో వివాహం జరిగింది. శ్రీనివాసరెడ్డి కమ్యూనిస్ట్ పార్టీ సభ్యులుగా ఉండి నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. వీరి వివాహం తర్వాత ఆమె కూడా పోరాటానికి మద్దతుగా నిలిచి పరోక్షంగా, ప్రత్యక్షంగా సహాయ సహకారాలందించారు. వీరికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు.

అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు: ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న హెచ్‌సిటీ ప్రాజెక్ట్, ఎస్ఎన్‌డీపీలో భాగంగా నాలా విస్తరణ పనులపై గురువారం మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, డీసీ ప్రశాంతి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 35, వంకాయ 45, బెండకాయ 55, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 45, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 23, బీన్స్ 35, క్యారెట్ 57, గోబి పువ్వు 30, దొండకాయ 60, చిక్కుడుకాయ 60, గోరు చిక్కుడు 60, బీట్‌రూట్ 35, క్యాప్సికం 55, ఆలుగడ్డ 26, కీర 20, దోసకాయ 28, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 40, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 12-15, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

సీఎం ఫొటో లేకుండా చెక్కుల పంపిణీ

రెవెన్యూ అధికారులపై కాంగ్రెస్ నేత బండి రమేష్ ఆగ్రహం


తహసీల్దార్ కార్యాలయంలో నిరసన తెలుపుతున్న బండి రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు.

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఫొటో లేకుండా చెక్కుల పంపిణీ చేయడంపై కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ ఇన్‌చార్జి బండి రమేష్ ఫైర్ అయ్యారు. వెంటనే సీఎం ఫొటోతో ఉన్న బ్యానర్‌ను ఏర్పాటు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో కూకట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఉద్రిక్తత నెలకొంది. కేపీహెచ్‌బీలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో 214 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబీహా బేగం పంపిణీ చేశారు. అయితే అంతకంటే ముందుగానే పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అక్కడికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ ఇన్‌ఛార్జి బండి రమేష్ సీఎం ఫొటో లేకపోవడాన్ని గమనించారు. ప్రభుత్వ కార్యక్రమం సీఎం ఫొటో లేకుండా ఎలా నిర్వహిస్తారని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు తొత్తులుగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తహసీల్దార్ కార్యాలయంలో చెక్కులు ఇవ్వాల్సిన అవసరం ఏంటని మండిపడ్డారు. లబ్ధిదారులను బయటపెట్టి రహస్యంగా సదరు ప్రజాప్రతినిధులకు రాచమర్యాదలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు చివరికి సీఎం ఫొటోతో కూడిన బ్యానర్ ఏర్పాటు చేయడంతో వివాదం సద్దుమణిగింది.

మూసాపేటలో కార్డన్ సెర్చ్

- జనతానగర్‌లో 1300 ఇళ్లలో తనిఖీలు
- డేటా సేకరించిన పోలీసులు
- పత్రాలు లేని 15 వాహనాలు సీజ్
- గంజాయి సేవించిన ఇద్దరు అదుపులోకి


వివరాలు సేకరిస్తున్న డీసీపీ సురేశ్‌కుమార్, ఏసీపీలు రవికిరణ్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి తదితరులు

కూకట్‌పల్లి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మూసాపేటలోని జనతానగర్‌లో పోలీసులు గురువారం రాత్రి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి, కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ సుబ్బారావు, పోలీస్ ఇన్‌స్పెక్టర్‌లతో కలిసి డీసీపీ సురేశ్ కుమార్ కార్డన్ సెర్చ్‌లో పాల్గొన్నారు. జనతానగర్‌లోని 1300 ఇళ్లలో ఉంటున్న వారి పూర్తి వివరాలు సేకరించారు. సరైన పత్రాలు లేని 15 వాహనాలు పోలీసులు సీజ్ చేశారు. గంజాయి సేవించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కిరాయి ఉంటున్నవారు ఎప్పటినుంచి ఉంటున్నారు, ఎవరైనా అనుమానితులు ఉంటున్నారా.. అన్న కోణంలో వివరాలు సేకరించారు. తెలంగాణకు చెందిన 38శాతం, ఆంధ్రప్రదేశ్ 32శాతం, ఒడిశా 19శాతం, వెస్ట్‌బెంగాల్ 2శాతం, ఉత్తర్‌ప్రదేశ్ 3శాతం, బీహార్ 2శాతం, అస్సాం, మహారాష్ట్రల వారు 1 శాతం చొప్పున, ఇతర రాష్ట్రలకు చెందిన ప్రజలు 2శాతం ఉన్నట్లు గుర్తించారు. నేర చరిత్ర కలిగి ఉన్న 3శాతం ఉన్నట్లు గుర్తించారు. కాలనీలో ఇంటి యజమానులకు, కిరాయిదారులకు ఉన్న వాహనాల వివరాలు కూడా సేకరించినట్లు తెలిపారు. కార్డన్ సెర్చ్‌లో 12 మంది ఇన్‌స్పెక్టర్లు, 22మంది ఎస్సైలు, 193 మంది పోలీసులు పాల్గొన్నారు.


సున్నం చెరువు వద్ద ఆందోళన చేస్తున్న బీజేపీ, వీహెచ్‌పీ కార్యకర్తలు

ఆంజనేయ స్వామి ఆలయం

తొలగించొద్దంటూ ఆందోళన

అల్లాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సున్నం చెరువు సుందరీకరణ పేరుతో చెరువు పరిసరాల్లోని ఆంజనేయస్వామి పురాతన ఆలయాన్ని తొలగించవద్దంటూ పలు ప్రజా సంఘాలు గురువారం ఆందోళనకు దిగాయి. తాము సుందరీకరణకు వ్యతిరేకం ఓబీసి మోర్చా మేడ్చల్ జిల్లా ప్రతినిధి పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గతంలోనే ఆలయం జోలికి వెళ్లం అంటూ హైడ్రా అధికారులు ఇచ్చిన హామీని ఆయన గుర్తు చేశారు. దీంతో అధికారులు ఆలయం పరిసరాల చెంతకు రాకుండా వెళ్లినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ మూసాపేట కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్ యాదవ్, వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, బోరబండ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలాకి కిషోర్, నేత చింటూ, యువ మోర్చా నేత గణేష్ రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై

విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మహేష్ తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మీపై ఆధారపడిన కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొనే వాహనం నడపాలని ఎస్‌సీఎస్‌సీ మేనేజర్ మహేష్ అన్నారు. ఈ మేరకు సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) సహకారంతో సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో గురువారం శ్రీసాయినగర్‌లో జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, సిగ్నల్ జంప్, రాంగ్ రూట్, లైసెన్స్ లేకుండా వాహన నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, ఓవర్ స్పీడ్ వంటి వాటిపై విపులంగా వివరించారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు, హాస్పిటల్ అడ్మిషన్స్‌పై లెక్కలతో చూపించారు. విద్యార్థులకు ఉన్న సందేహాలను మహేష్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ రమేష్, ట్రాఫిక్ వలంటీర్లు శ్రీనివాసరెడ్డి, ఐస్‌క్రీం వెంకట్‌రెడ్డి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ


కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులో ఉదయ్‌కిరణ్ గడస్వామి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. చంద్రశేఖర్ గురుస్వామి ఆధ్వర్యంలో కన్నుల పండువగా పడిపూజ జరిగింది.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి)


కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణస్వామి ఇంట్లో గురువారం అయ్యప్ప పడిపూజ అత్యంత ఘనంగా నిర్వహించారు. భక్తిపాటలతో అయ్యప్పస్వాములు సందడి చేశారు.

- కూకట్‌పల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి)

ఎన్టీఆర్ నగర్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ నిర్మించిన షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. బాబా వారికి హారతి తదితర పూజల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సాయిబాబా భక్తులు, స్థానిక వాసులు పాల్గొన్నారు.

తులం బంగారం హామీ నీటి మూటేనా..?

- షాదీముబారక్ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే మాధవరం


కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కార్పొరేటర్లు

కూకట్‌పల్లి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నగదు ప్రోత్సాహకంతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ నీటిమూటేనా అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం బాలానగర్ తహసీల్దార్ కార్యాలయంలో కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మందాడి శ్రీనివాస్‌రావులతో కలిసి 67మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో నాటి సీఎం కేసీఆర్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు లక్షా పదహారువేల రూపాయలు ఇచ్చారన్నారు. కానీ, ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఈ పథకాల కింద డబ్బుతో పాటు తులం బంగారం ఇస్తామని బూటకపు మాటలు చెప్పి ప్రజలను ప్రలోభాలకు గురిచేశారన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా తులం బంగారం హామీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీలో కల్వకుంట్ల కవిత ప్రచారం


కేపీహెచ్‌బీలో విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న కల్వకుంట్ల కవిత, సుకుమార్ రావు, వరిష్ఠ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలు, ఆన్‌లైన్ బెట్టింగ్‌కు విద్యార్థులు బానిస కావద్దని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లిలో జాగృతి జనం బాటలో పాల్గొనేందుకు వెళ్తున్న ఆమె దారిలో ఉండగానే కేపీహెచ్‌బీలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. తెలంగాణ జాగృతి సీనియర్ వెరిచర్ల సుకుమార్ రావు, టీజీఎస్ రాష్ట్ర విద్యార్థి కార్యదర్శి పెద్దిరాజు వరిష్ఠ ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె విద్యార్థులతో కలిసి సే నో డ్రగ్స్, సే నో టు బెట్టింగ్ ప్లకార్డులు చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు.

హస్మత్‌పేటలో అమావాస్య అన్నదానం


అన్నదానం కార్యక్రమంలో ముద్దం మల్లికార్జున్ యాదవ్, సంఘం సభ్యులు

కూకట్‌పల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని బీఆర్ఎస్ యువనేత ముద్దం మల్లికార్జున్‌యాదవ్ అన్నారు. గురువారం ఓల్డ్ బోయినపల్లిలోని హస్మత్‌పేట అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవబావంతో ముందుకుసాగాలని కోరారు. ఆర్యవైశ్యసంఘం ప్రతినిధులు బాలేశం, వీరేశం, విజయ్‌కుమార్, రాజు, అశోక్, రమణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లికి చేరుకున్న సీపీఐ ప్రచారజాత


కార్యక్రమంలో ప్రచార జాత కళాబృందం, నాయకులు

హైదర్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాలు చలో ఖమ్మం ప్రచారజాత కూకట్‌పల్లి బస్టాండ్‌కు చేరుకుంది. ఈ జాతలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశుపద్మ, వారి బృందం ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రచార జాతను బాసర నుంచి ఖమ్మం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి హరినాథ్, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కార్మికులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

మీ కోసం..

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా? ఇలాంటివి ఏవైనా ఫోన్‌లో కూడా అధికారులకు సమాచారం అందించి, పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి. గోవర్ధన్ గౌడ్	9154299633
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- జి.నిఖిల్ రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	7995007398
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. రమేష్	9909732030
హైదర్‌నగర్- సీలం రాజీవ్, ఏఈఈ	7995009083
ఆల్విన్‌కాలనీ, ఎస్.శ్రావణి, ఏఈ	7337557252
మూసాపేట్ సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇ.యు. రమేష్	9949994029
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	9381121636
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691
మూసాపేట్, శైలజ, ఏఈఈ	9347357473
ఫతేనగర్, పొడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873

చలి.. చంపేస్తోంది!



- నగరంలో రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- నూలు వస్త్రాలకు పెరుగుతున్న డిమాండ్
- రూ.200 నుంచి 1200 వరకు పలుకుతున్న ధర

గచ్చిబౌలి, నవంబరు20 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత చలికాలంలో విపరీతమైన చలిగాలులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చలిబారినుంచి రక్షించుకునేందుకు ప్రజలు నూలు వస్త్రాల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో ఉన్ని దుస్తుల అమ్మకాలు జోరందుకున్నాయి. ప్రతీ సంవత్సరం ఈ సీజనల్ నార్త్ ఇండియన్స్ వచ్చి నగర శివారులోని చందానగర్, శేరిలింగంపల్లి, మియాపూర్ ప్రాంతాల్లో రోడ్లవెంబడి షాపులు ఏర్పాటు చేసుకుని అమ్మకాలు చేస్తున్నారు. స్వెటర్లు, రకరకాల క్యాపులు, రగ్గులు అన్ని వయస్సుల వారికి లభ్యమయ్యే విధంగా వ్యాపారులు అందుబాటులో ఉంచారు. వీటిని కొనేందుకు నగర వాసులు ఆసక్తి చూపిస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు వారికి కావాల్సిన స్వెటర్లు కొనుగోలు చేస్తుండటంతో ఈ షాపులు రద్దీగా మారాయి. రూ.200 నుంచి రూ.1200 వరకు విలువ చేసే వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. వారం రోజులుగా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఈ ఉన్ని వస్త్రాలు కాస్త ఉపశమనం కలిగిస్తున్నాయి.


నూలు వస్త్రాలను కొనుగోలు చేస్తున్న ప్రజలు

మూడు నెలలే మా వ్యాపారం



ప్రతీ సంవత్సరం నవంబరు, డిసెంబరు, జనవరి ఈ మూడు నెలలు మాత్రమే మా వ్యాపారం కొనసాగుతుంది. ఏడాది పొడవునా ఇంటి వద్దే ఉండి వ్యవసాయ పనులు చేసుకుంటాం. చలికాలంలో నూలు వస్త్రాలు అమ్మకాలు చేస్తాం. మాకు దగ్గర ఉన్న పరిశ్రమలో హోల్‌సేల్‌గా కొని ఇక్కడకు వచ్చి అమ్మకాలు చేస్తాం. ఈ విధంగా జీవనోపాధి సాగిస్తాం. ఢిల్లీ, హర్యానా, లుధియాన తదితర ప్రాంతాలకు చెందిన మా బంధువులు కూడా ఇదే వ్యాపారం చేస్తారు. గత ఏడాది కంటే ఈ ఏడాది అమ్మకాలు బాగానే ఉన్నాయి.

- దీపక్, మధ్యప్రదేశ్



పద్మశాలీ వనభోజన మహోత్సవంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సత్యనారాయణ

సామూహిక జీవనానికి వనభోజనాలు దోహదం

షాపూర్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వనభోజనాలు సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసేందుకు దోహదపడతాయని సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. గాజులరామారం డివిజన్‌లో గురువారం జరిగిన పద్మశాలీ వనభోజన మహోత్సవానికిఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, మన ప్రయోజనాల కోసం మన పూర్వీకులు అనేక ఆచారాలను, సంప్రదాయాలను తీసుకొచ్చారని, వాటిలో భాగమే వనభోజన మహోత్సవమని అన్నారు. వనభోజనాలు ప్రజల మధ్య సాన్నిహిత్యం పెంపునకు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంటుక రూప, సంఘం మహిళా పట్టణ అధ్యక్షురాలు పరండ్ల శారద, యూత్ అధ్యక్షుడు గుండేటి శ్రీధర్, పద్మశాలీ సంఘం గాజులరామారం నాయకులు నాయినాథ్ నేత, కస్తూరి బాల్‌రాజ్, తెలంగాణ సాయి, సీనియర్ జర్నలిస్టులు ఈనాడు శ్రీనివాస్, టి.రమేష్, బూరెలా ముకేశ్, దూలప్ప, శ్రీదేవి, నాగభూషణం, పాండు, జి.రాజశేఖర్ పాల్గొన్నారు.

పొంచి ఉన్న ముప్పు



గాజులరామారం సర్కిల్ సూరారంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్ రామ్ భవనం సమీపంలోని ప్రధాన రహదారి పక్కన వరద నీటి కాలువ పైకప్పు లేక పోవడంతో ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో వాహనదారులు ఆదమరిచి అటుగా వెళ్తే కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి, ప్రమాదాలు జరగకుండా మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

- కుత్బుల్లాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి)

షాపూర్‌నగర్ పీహెచ్‌సీ ఇన్‌చార్జి బదిలీ


డాక్టర్ నవనీత

షాపూర్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మెడికల్ ఇన్‌చార్జి డాక్టర్ నవనీత డిప్యూటేషన్‌పై మేడ్చల్‌కు బదిలీ అయ్యారు. ఈ స్థానంలో డాక్టర్ కీర్తిని కాంట్రాక్ట్ పద్ధతిపై ప్రభుత్వం నియమించింది. కాగా, డాక్టర్ నవనీత ఏడేళ్లు ఇక్కడ కాంట్రాక్ట్ విధానంలో పని చేయగా, రెండేళ్లగా పర్మనెంట్‌గా పని చేస్తున్నారు. సుదీర్ఘ కాలం పాటు ఈ ప్రాంత వాసులకు సేవలందించిన డాక్టర్ నవనీత పలు ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి మంచి డాక్టర్‌గా పేరు పొందారు. ఆసుపత్రిలోని పలు సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా కొత్త ఆసుపత్రి భవనం నిర్మించేందుకు ఎంతగానో కృషి చేశారు.


రోడ్డు మధ్యలో గుంతలోకి చేరిన తాగునీరు

తాగునీటి వృథాను అరికట్టాలి

పేట్‌బషీరాబాద్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): తాగు నీరు లీకై రోడ్డుపై ఉన్న గుంతలోకి చేరుతోంది. ఆ రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనాలు ఆ గుంతలోంచి వెళ్లడంతో నీళ్లు ఎగిరి పాదచారులపై పడి ఇబ్బంది పడుతున్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్‌కు వచ్చే ప్రధాన రహదారిలో తాగునీటిని విడుదల చేసినప్పుడు రోడ్డుపై వృథాగా పోతోంది. ఈ దారిలోని బస్టాప్ సమీపంలోని రోడ్డులో పైప్‌లైన్ పగిలి నీరు వృథాగా పోతున్నదని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లో కొన్ని కాలనీలకు నీరు సరిగా రావడం లేదని ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. లీకేజీలను నివారించి తాగునీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


మాట్లాడుతున్న పశ్యపద్మ

'ప్రజల కోసం పోరాడేది సీపీఐనే'

జీడిమెట్ల,నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రజల కోసం పోరాడేది సీపీఐ పార్టీనేని జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు ప్రచారజాతా గురువారం జగద్గిరిగుట్ట, గిరినగర్, షాపూర్‌నగర్‌కు చేరుకుంది. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, ఏవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలవుడ్ల ఖాద్రి, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు ఉప్పలయ్య, రైతుసంఘం రాష్ట్ర కోశాధికారి డీజే నరేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. మండల కార్యదర్శి స్వామి, జిల్లా కార్యదర్శి ఉమామహేష్, హరినాథ్, రాములు,యేసురత్నం,హైమావతి పాల్గొన్నారు


హెచ్ఎంకు చెక్కును అందజేస్తున్న గొల్ల జాన్

ఎన్ఎస్‌యూఐ నేత ఔదార్యం..
పేద విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపు

షాపూర్‌నగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థుల పరీక్ష ఫీజును చెల్లించి ఔదార్యాన్ని చాటుకున్నాడు తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ నాయకుడు గొల్ల జాన్. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా షాపూర్‌నగర్ పాఠశాలకు చెందిన 88 మంది విద్యార్థుల పరీక్ష ఫీజు కట్టాలని కోరుతూ ఆ మొత్తానికి పాఠశాల హెచ్ఎంకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జాన్ మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షల్లో మొదటి ర్యాంక్ సాధించే విద్యార్థికి ఉన్నత విద్య కోసం సహాయం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జాతీయ కోఆర్డినేటర్ మన్నె జీవన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, నాయకులు రితివిక్, సాద్విక్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరుగుతున్నా పట్టదాయె!

- జంట సర్కిళ్ల పరిధిలో గుంతలపడి అధ్వానంగా మారిన రోడ్లు
- అదుపుతప్పి పడిపోతున్న ద్విచక్ర వాహనదారులు
- మరమ్మతులు చేపట్టని అధికారులు


చింతల్ ప్రధాన రోడ్డులోని ఫిష్ మార్కెట్ రోడ్డు రోడ్డు దుస్థితి ఇదీ


రాఘవేంద్రకాలనీలో ప్రమాదకరంగా ఉన్న గుంత


పద్మానగర్ ఫేజ్-2 రోడ్డు పక్కన గుంతలో నిలిచిన మురుగు నీరు

కుత్బుల్లాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్లు గుంతలు పడి అధ్వానంగా తయారయ్యాయి. ఈ గుంతల వల్ల నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఈ గుంతల్లో అదుపుతప్పి పడిపోతున్నారు. కొందరు స్వల్పగాయాలతో బయట పడుతుండగా, మరికొందరు తీవ్రగాయాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు.

- భూగర్భ డ్రైనేజీ, వరద నీటి కాలువల కోసం రోడ్లను తవ్విస్తున్న అధికారులు పనులు పూర్తయ్యాక రోడ్లకు సీసీతో ప్యాచ్ వర్క్ చేయించాల్సి ఉండగా, కేవలం మట్టితో పూడ్చి చేతులు దులిపేసుకుంటున్నారు. దీంతో మట్టి దిగిపోయి అక్కడ గుంతలు ఏర్పడుతున్నాయి.
- కొన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లను నాణ్యత లేకుండా నిర్మించడం వల్ల వేసిన కొద్ది రోజులకే శిథిలమై గుంతలుగా మారిపోతున్నాయి. వేగంగా వస్తున్న వాహనదారులకు రోడ్లపై ఉన్న ఆ గుంతలు కనిపించక ప్రమాదాలకు గురై గాయపడుతున్నారు.

ఎక్కడెక్కడంటే..

- గాజులరామారం సర్కిల్ చింతల్ సాయినగర్ నాలా చేపల మార్కెట్ వద్ద వరద నీటి కాలువను వేయించి ప్యాచ్ వర్క్ చేయకుండా వదిలేశారు. నర్సాపూర్ ప్రధాన రోడ్డు కావడం, కంకర తేలి గుంతగా మారడంతో వాహనదారులు అక్కడికి వచ్చే సరికి సడెన్ బ్రేక్ వేసి ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెప్తున్నారు.
- చింతల్ డివిజన్ భగత్‌సింగ్ నగర్ హనుమాన్ ఆలయం ఎదురుగా రోడ్డు మధ్య ఉన్న డ్రైనేజీపై వరద నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఇనుప జాలీ కుంగిపోయింది. వాహనదారులు, పాదచారులు అందులో పడిపోకుండా స్థానికులు రాళ్లను హెచ్చరికగా ఏర్పాటు చేశారు.
- జీడిమెట్ల డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ రాఘవేంద్రకాలనీలోని ప్లాట్ నెంబర్ 52 వద్ద రోడ్డుపై భారీ గుంత ఏర్పడటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.
- పద్మానగర్ ఫేజ్-2 చాక్లెట్ కంపెనీ మూల మలుపు వద్ద రోడ్డు పక్కన గుంతలా ఏర్పడింది. అందులో మురుగునీరు నిలవడంతో గుంత కనిపించక వాహనదారులు అందులో పడిపోతున్నారు. అధికారులు గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేయించి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.


భగత్‌సింగ్‌నగర్‌లో కుంగిన ఇనుప జాలీపై హెచ్చరికగా స్థానికులు పెట్టిన బండరాళ్లు

35 మందికి సీఎం సహాయ నిధి ఎల్ఓసీల అందజేత


ఎల్ఓసీలను పంపిణీ చేస్తున్న కేఎం గౌరీష్ తదితరులు

కుత్బుల్లాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం, కుత్బుల్లాపూర్ సర్కిళ్లతో పాటు నిజాంపేట, కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలకు చెందిన 35 మంది పేదలు అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో వీరు ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసి తమకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. వీరందరికీ ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సాయం మంజూరు చేయించారు. మొత్తం రూ. 11.50 లక్షలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఎల్ఓసీలను జారీ చేసింది. లబ్ధిదారులకు గురువారం చింతల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, కార్పొరేటర్లు జగన్, సత్యనారాయణ, నిజాంపేట మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్‌ల చేతుల మీదుగా ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

3వ రోజూ కొనసాగిన రోడ్డు ఆక్రమణల తొలగింపు


బాచుపల్లిలో రోడ్డు పక్కన వెలిసిన ఆక్రమణలను ఎక్స్‌కవేటర్‌తో తొలగింపజేస్తున్న మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు

నిజాంపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లి , నిజాంపేట ప్రాంతాల్లో రోజు రోజుకూ పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేయడంపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ పర్యవేక్షణలో గతంలో ఎన్నడూ లేని విధంగా బాచుపల్లి ఫ్లైఓవర్ వద్ద ఏర్పడిన గుంతల్లో ఎక్స్‌కవేటర్ సహాయంతో మట్టి, సన్న కంకర పొడి పోయిస్తున్నారు. ఇలా చేయించడం వల్ల ఆ ప్రాంతంలో వాహనాలు సాఫీగా వెళ్లి పోతున్నాయి. అదే విధంగా మూడు రోజులుగా బాచుపల్లి, రాజీవ్‌గాంధీనగర్, గోకరాజు రంగరాజు కళాశాల నుంచి నిజాంపేటలోని ఆంజనేయ ఆలయం వరకు రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా వెలిసిన షాపుల సముదాయాలను ఎక్స్‌కవేటర్ సహాయంతో తొలగించారు. అదే తరహాలో గురువారం బాచుపల్లిలో ఎస్ఎల్‌జీ ఆస్పత్రి, కౌసల్య కాలనీతో పాటు బాచుపల్లి ప్రధాన రోడ్డులో వెలిసిన చిన్న చిన్న వ్యాపార దుకాణాలను తొలగించారు. ఈ ప్రాంతంలో రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాకు తోడు వాహనాల రాకపోకలు విపరీతంగా పెరిగాయని, దీంతో రోడ్ల పక్కన వెలిసిన దుకాణాలతో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారుతోందన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమానికి సానుకూలంగా సహకరించాలని, ఎక్కడ ఏ సమస్య ఉన్నా తమకు సమాచారం అందించాలని సీఐ ప్రశాంత్ సూచించారు.

రోడ్డును ఆక్రమించి మెట్ల నిర్మాణం

- నిత్యం ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల అవస్థలు


రోడ్డును ఆక్రమించి నిర్మించిన మెట్లు

కుత్బుల్లాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ వెంకటేశ్వరనగర్ కాలనీలో కుత్బుల్లాపూర్ నుంచి చింతల్ ఎల్లమ్మ ఆలయానికి వెళ్లే రోడ్డులో వరద నీటి కాలువ ఉంది. ఈ కాలువ పక్కన ఉన్న ఇళ్ల వారు ఇటీవల నాలాపై సీసీతో స్లాబ్ వేయించుకున్నారు. అయితే, ఓ ఇంటి యజమాని నాలాపై స్లాబ్ వేయించడంతో పాటు నాలాకు ఇటు వైపు ఉన్న రోడ్డును ఆక్రమించి మెట్లను నిర్మించాడు. ఉదయం, సాయంత్రం సమయంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోందని, ఆ సమయంలో వాహనదారులకు ఈ మెట్లు అడ్డు వస్తుండటంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ అవుతోందని స్థానికులు చెప్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును ఆక్రమించి నిర్మించిన మెట్లతో పాటు నాలాపై వేసిన స్లాబ్‌ను తొలగించాలని పలువురు కోరుతున్నారు.


బౌరంపేట ప్రభుత్వ పాఠశాలలో వందేమాతరం గీతాలాపనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, విద్యార్థులు

వందేమాతరం గీతాలాపన

దుండిగల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య ఉద్యమంలో జాతిని జాగృతం చేసిన వందేమాతరం గీతాన్ని గురువారం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు, అధ్యాపకులు, బీజేపీ నాయకులు ఆలపించారు. అనంతరం బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతీ వ్యక్తిలో దేశభక్తి ఉండాలని, ఎక్కడ ఉన్నా దేశం కోసం, భారత సంస్కృతిని కాపాడడం కోసం, భారత ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాపింపజేయడం తమ బాధ్యతగా విద్యార్థులుగుర్తించాలని సూచించారు. వందేమాతరం గీతం ఎంతో మందిని ఉత్తేజపరిచి, యువతలో దేశ భక్తిని నింపి, తెల్లవారిని తరిమికొట్టిందని, 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బౌరంపేట ప్రభుత్వ పాఠశాలలో ఈ ఉత్సవం నిర్వహించామన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోధ్యాయుడు రామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ పనుల్లో జాప్యాన్ని నిరసిస్తూ..
23న 'మీ గొంతును పెంచండి'

పేట్‌బషీరాబాద్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : బోయినపల్లి నుంచి మేడ్చల్ వరకు జరుగుతున్న ఫ్లైఓవర్ పనులు పూర్తి కాకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 23న సుచిత్ర సర్కిల్‌లో మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు 'మీ గొంతును పెంచండి' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. గత నాలుగేళ్లుగా సంవత్సరాలుగా ఎన్‌హెచ్-44 రహదారిలో ఫ్లైఓవర్ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, దీంతో రోజు వారిగా ప్రయాణం చేసే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి హాజరవుతారని, పనులు పూర్తి చేయడంతో నిర్లక్ష్యం కారణంగా సంభవించే ప్రతీ మరణానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని, అలాగే లక్షలాది మంది ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి, రాకపోకలు మెరుగు పరచడానికి మంజూరైన జేబీఎస్ మేడ్చల్ మెట్రో కారిడార్‌ను వెంటనే ప్రారంభించాలని సభ్యులు కోరారు.

'కార్మికులపై సూపర్‌వైర్ల పెత్తనాన్ని అరికట్టాలి'

నిజాంపేట్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్మికులపై సూపర్‌వైజర్లు పెత్తనం చలాయించడాన్ని అరికట్టాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ విషయమై గురువారం స్థానిక కార్మిక నాయకులతో కలిసి కమిషనర్ సాబేరు అలికి వినతి పత్రం సమర్పించి ఫిర్యాదు చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న కార్మికులను, సిబ్బందిని కొత మంది సూపర్‌వైజర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు 3 గ్రామాలతో ఏర్పడిన నిజాంపేట్ కార్పొరేషన్‌లో నిజానిజాలను తొక్కి పెడుతూ కార్మికులను గురి చేస్తున్నారని , ఈ విషయంలో ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.


నాయీబ్రాహ్మణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకాంద్

కుల వృత్తులను కాపాడేందుకు సహకారం

- ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కుల వృత్తులను కాపాడేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకాంద్ అన్నారు. నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు గురువారం పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి విచ్చల విడిగా కార్పొరేట్ సెలూన్లను ఏర్పాటు చేస్తుండటం వల్ల కుత్బుల్లాపూర్‌లో తమ ఉనికిని కోల్పోతున్నామని, అన్యకులస్తులు సెలూన్లను నిర్వహించడం వల్ల తమ పరిస్థితి దయనీయంగా మారుతోందని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుల వృత్తులకు పెద్ద పీట వేసిందని, సంఘం సభ్యులు ఐకమత్యంగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఓం మణికంఠ నాయీబ్రాహ్మణ సంఘం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు జి. వెంకటేశ్వర్లు, ఈఎస్ఆర్ వెంకట్, రవీందర్, హరికృష్ణ, ప్రసాద్, రవి, నాయీబ్రాహ్మణులు పాల్గొన్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య


ప్రణయ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఉరేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పేట్‌బషీరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ కూతురు ప్రణయ (29)కు శామీర్‌పేటకు చెందిన మహేందర్‌తో 2021లో వివాహం జరిగింది. పెళ్లైన కొంత కాలనీకి భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో ప్రణయ తన తల్లిదండ్రుల వద్దే ఉంటోంది. భార్యాభర్తల మధ్య మేడ్చల్ కోర్టులో కేసు నడుస్తోంది. ఈ నెల 19న రాత్రి ఇంట్లో జరిగిన గొడవ కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ప్రణయ తన గదిలోకి వెళ్లి చీరతో సీలింగ్ ఫాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పేట్‌బషీరాబాద్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

మరో మహిళ బలవన్మరణం

పేట్‌బషీరాబాద్, నవంబర్ 20 (ఆంధ్రజ్యోతి): ఉరేసుకొని యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామానికి చెందిన నిరోష (32) ఉపాధి నిమిత్తం నగరానికి వచ్చింది. ప్రైవేట్ బ్యాంకులో మేనేజర్‌గా పని చేస్తూ కుత్బుల్లాపూర్ పద్మానగర్ ఫేస్-2లో తమ్ముడు, చెల్లెలుతో కలిసి ఉంటోంది. ఇలా ఉండగా, గురువారం తమ్ముడు, చెల్లెలు లేని సమయంలో నిరోష ఇంట్లో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆమె మృతికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

మమతా కళాశాలకు వృద్ధురాలి మృతదేహం దానం


కొండకింది కమలమ్మ (ఫైల్)

నిజాంపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మదీనాగూడలోని షైహోమ్ జవాల్ నివాసి కొండకింది కమలమ్మ (86) గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. తాను చనిపోయాక తన మృతదేహాన్ని విద్యార్థుల పరిశోధనల నిమిత్తం మెడికల్ కాలేజీకి దానం చేయాలని కమలమ్మ గతంలో తమ కుటుంబ సభ్యులను కోరింది. దీంతో ఆమె మృతదేహాన్ని కుమారుడు కొండకింది రామకృష్ణారెడ్డి, కుమార్తెలు అలుగుపల్లి శంత, బత్తుల సుగుణ బాచుపల్లిలో మమతా అకాడమీ కళాశాలలోని అకడమిక్ డిపార్టుమెంట్‌కు అప్పగించారు. కమలమ్మ ఔన్నిత్యాన్ని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పువ్వాడ నయన్‌రాజు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నవీన్‌కుమారు కొనియాడారు.

డీసీఎం వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి

గాజులరామారం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన సూరారం పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన పి. శ్రీనివాస్ రెడ్డి (55) కుటుంబ సభ్యులతో కలిసి 30 ఏళ్ల క్రితం ఉపాధి నిమిత్తం నగరానికి వచ్చాడు. చింతల మధుసూదన్‌రెడ్డి నగర్‌లో భార్య, కుమారుడు, కుమార్తెతో కలిసి ఉంటూ ప్యాకింగ్ మిషన్ రిపేరింగ్ పని చేస్తున్నాడు. ఎవరైనా ఫోన్ చేస్తే వారి ఇంటికి వెళ్లి ప్యాకింగ్ మిషన్‌ను బాగు చేసి వస్తుంటాడు. ఇదే క్రమంలో గురువారం సూరారం రాజీవ్‌గాంధీనగర్‌కు వెళ్లి రిపేర్ చేసి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తూ సాయిబాబానగర్ చౌరస్తాలో రోడ్డు దాటుతుండగా బాలానగర్ నుంచి గండిమైసమ్మ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్ ఢీకొంది. తీవ్రగాయాలు కావడంతో శ్రీనివాస్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసుల కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ఆలయాల్లో పోలి పాడ్యమి పూజలు

చందానగర్, నవంబరు20 (ఆంధ్రజ్యోతి): పోలి పాడ్యమి సందర్భంగా శుక్రవారం (నేడు) చందానగర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పలు ఆలయాల్లో పోలి స్వర్గం కథ చెప్పిన అనంతరం భక్తులు నీటిలో దీపాలను వదిలి సాలగ్రామ, దీప, వస్త్రదానం, స్వయంపాక దానం తదితర కార్యక్రమాలు శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ షిరిడీసాయిబాబా ఆలయాలతోపాటు పలు ఆలయాల్లో నిర్వహించనున్నట్లు ఆలయాల కమిటీ సభ్యులు తెలిపారు.


ఆర్టీసీ కాలనీలో ప్రజాబాట కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ అధికారులు

ఆర్టీసీ కాలనీలో విద్యుత్ అధికారుల ప్రజాబాట

రాయదుర్గం, నవంబరు20 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ తారానగర్ సెక్షన్‌లోని ఆర్టీసీ కాలనీలో గురువారం ప్రజాబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈ పాండ్యసర్ వినియోగ దారుల ఫిర్యాదులపై ఆర్టీసీ కాలనీ, మురళీధర్ సొసైటీని సందర్శించి ఆ ప్రాంతాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి నిరంతర విద్యుత్ సరఫరా పెరుగుదల గురించి చర్చించారు. 10స్పాన్‌ల కొత్త ఎల్‌టీ కండక్టర్ స్ట్రింగ్ పనిని ప్రాధాన్యత ప్రాతిపదికన చేయాలని, ఇది అంతరాయాలను తగ్గించే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గచ్చిబౌలి ఏడీఈ శివకృష్ణప్రసాద్, తారానగర్ ఏఈ వెంకట్‌నారాయణ, ఓఅండ్ఎం సిబ్బంది పాల్గొన్నారు.


అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు: ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న హెచ్‌సిటీ ప్రాజెక్ట్, ఎస్ఎన్‌డీపీలో భాగంగా నాలా విస్తరణ పనులపై గురువారం మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, డీసీ ప్రశాంతి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి రూ.1,606 కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అధికారులు త్వరితగతిన పనులు చేపట్టాలని.. పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని కోరారు. నాలా విస్తరణ పనులపై అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రాజెక్ట్ విభాగం అధికారులు పాల్గొన్నారు.


బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

బాల్య వివాహాలపై పిల్లలకు అవగాహన

రాయదుర్గం,నవంబరు20 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గం సెంటర్-2లో బాల్య వివాహాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తాజ్‌బాబు మాట్లాడుతూ, బాల్య వివాహాల ద్వారా జరిగే అనర్థాలను వివరించారు. బాగా చదువుకుని తమ కాళ్లపై తాము నిలబడి తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతిశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు


షిరిడీ సాయికి పూజలు చేస్తున్న కార్పొరేటర్

హైదర్‌నగర్, నవంబరు20 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ నిర్మించిన షిరిడీ సాయిబాబా ఆలయంలో గురువారం కార్పొరేటర్ ప్రత్యేక పూజలు చేశారు. బాబా వారికి హారతి తదితర పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సాయిబాబా భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో ప్రచార జాతా కళాబృందం, నాయకులు

కూకట్‌పల్లికి చేరుకున్న సీపీఐ ప్రచార జాతా

హైదర్‌నగర్, నవంబరు20 (ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలు చలో ఖమ్మం ప్రచారజాత బుధవారం కూకట్‌పల్లి బస్టాండ్‌కు చేరుకుంది. ఈ జాతాలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశు పద్మ, వారి బృందం ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీపీఐ వందేళ్లు పూర్తికావస్తున్న సందర్భంలో ఈ ప్రచార జాతా బాసర నుంచి ఖమ్మం వరకు నిర్వహిస్తున్నట్లు, సమసమాజ నిర్మాణానికి కార్మిక, కర్షక వర్గం సమాన న్యాయం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి హరినాథ్, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కార్మికులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మీపై ఆధారపడిన కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొనే వాహనం నడపాలని ఎస్‌సీఎస్‌సీ మేనేజర్ మహేష్ అన్నారు. ఈ మేరకు సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) సహకారంతో సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో గురువారం శ్రీసాయినగర్‌లో జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, సిగ్నల్ జంప్, రాంగ్ రూట్, లైసెన్స్ లేకుండా వాహన నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, ఓవర్ స్పీడ్ వంటి వాటిపై విపులంగా వివరించారు.

చలి.. చంపేస్తోంది!

నగరంలో రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు

నూలు వస్త్రాలకు పెరుగుతున్న డిమాండ్

రూ.200 నుంచి 1200 వరకు పలుకుతున్న ధర

గచ్చిబౌలి, నవంబరు20 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత చలికాలంలో విపరీతమైన చలిగాలులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చలిబారినుంచి రక్షించుకునేందుకు ప్రజలు నూలు వస్త్రాల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో ఉన్ని దుస్తుల అమ్మకాలు జోరందుకున్నాయి. ప్రతీ సంవత్సరం ఈ సీజనల్ నార్త్ ఇండియన్స్ వచ్చి నగర శివారులోని చందానగర్, శేరిలింగంపల్లి, మియాపూర్ ప్రాంతాల్లో రోడ్లవెంబడి షాపులు ఏర్పాటు చేసుకుని అమ్మకాలు చేస్తున్నారు. స్వెటర్లు, రకరకాల క్యాపులు, రగ్గులు అన్ని వయస్సుల వారికి లభ్యమయ్యే విధంగా వ్యాపారులు అందుబాటులో ఉంచారు. వీటిని కొనేందుకు నగర వాసులు ఆసక్తి చూపిస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు వారికి కావాల్సిన స్వెటర్లు కొనుగోలు చేస్తుండటంతో ఈ షాపులు రద్దీగా మారాయి. రూ.200 నుంచి రూ.1200 వరకు విలువ చేసే వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. వారం రోజులుగా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఈ ఉన్ని వస్త్రాలు కాస్త ఉపశమనం కలిగిస్తున్నాయి.


నూలు వస్త్రాలను కొనుగోలు చేస్తున్న ప్రజలు



మూడు నెలలే మా వ్యాపారం



ప్రతీ సంవత్సరం నవంబరు, డిసెంబరు, జనవరి ఈ మూడు నెలలు మాత్రమే మా వ్యాపారం కొనసాగుతుంది. ఏడాది పొడవునా ఇంటి వద్దే ఉండి వ్యవసాయ పనులు చేసుకుంటాం. చలికాలంలో నూలు వస్త్రాలు అమ్మకాలు చేస్తాం. మాకు దగ్గర ఉన్న పరిశ్రమలో హోల్‌సేల్‌గా కొని ఇక్కడకు వచ్చి అమ్మకాలు చేస్తాం. ఈ విధంగా జీవనోపాధి సాగిస్తాం. ఢిల్లీ, హర్యానా, లుధియాన తదితర ప్రాంతాలకు చెందిన మా బంధువులు కూడా ఇదే వ్యాపారం చేస్తారు. గత ఏడాది కంటే ఈ ఏడాది అమ్మకాలు బాగానే ఉన్నాయి. - దీపక్, మధ్యప్రదేశ్

మెరుగైన ప్రజా రవాణా కోసం కృషి చేస్తున్నాం

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్‌తో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

చందానగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మెరుగైన ప్రజా రవాణా సౌకర్యాల కల్పన దిశగా ముందుకెళ్తున్నట్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ జాతీయ రహదారి(65) నుంచి అమీన్‌పూర్ కమాన్ వరకు సుమారు రూ.45 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే 2.7 కి.మీ పొడవుతో నాలుగులేన్ల రహదారి విస్తరణ పనులను గురువారం కార్పొరేటర్ మంజులా రఘునాథ్‌రెడ్డి, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రిసిటీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజల రాకపోకల సమయంలో ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణే ఉదాహరణ అన్నారు. రద్దీ ప్రాంతాలలో ప్రజలు అవస్థలు పడకుండా రోడ్ల విస్తరణ చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో అనేక చోట్ల ఫ్లై వంతెనలు, అండర్ పాసులు, స్కై వేలు నిర్మిస్తున్నామన్నారు. అంతేకాకుండా కాలనీలకు ఇంటర్ లింక్ రోడ్లను కూడా చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రధాన రహదారి కూడళిలో కూడా రోడ్డు విస్తరించడం జరుగుతుందన్నారు. శేరిలింగంపల్లిలో ట్రాఫిక్ రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే ఓఆర్ఆర్ రింగ్‌రోడ్డు ఎగ్జిట్ నెంబర్ 4కు వెళ్తుందని.. దీంతో దూరభారం తగ్గే అవకాశం ఉందన్నారు. చందానగర్ జాతీయ రహదారి (65) శ్రీదేవి థియేటర్ నుంచి అమీన్‌పూర్ కమాన్ వరకు నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈఈ నాయ్యా, డీఈ హరిష్‌రావు, టౌన్‌ప్లానింగ్ రోహన్, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎండీ ఇబ్రహీం, పోచయ్య, ఎల్లమయ్య, నరేందర్ బల్లా, కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

నోటీసులు జారీచేసే పనిలో 'టౌన్‌ప్లానింగ్'

'అక్రమ నిర్మాణాలపై అలసత్వం' ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

మియాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): 'అక్రమ నిర్మాణాలపై అలసత్వం' పేరిట ఆంధ్రజ్యోతిలో గురువారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలపై శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులను వివరణ కోరారు. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి నోటీసులు ఇస్తారని, వారి అనుమతి పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నతాధికారులకు వివరణ ఇచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంలో అందరూ శాఖాహారులే.. రొయ్యలు ఎట్ల మాయమయ్యాయనే సామెత చందంగా టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు ఉంది. సర్కిల్ పరిధిలో 50కి పైగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా, తలా పాపం తిలా పిడికెడు అన్నట్లు 50 కిపైగా అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు వాటిపై మౌనం వహించడం వెనుక పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారాయని తెలుస్తోంది. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారి పార్క్ స్థలానికి భవన నిర్మాణ అనుమతులు ఇవ్వడంతో సదరు అధికారిపై వేటు పడింది. తాజాగా చైన్ మెన్లు టౌన్ ప్లానింగ్ అధికారులపై అవినీతి ఆరోపణలు రావడంతో వారిపై కూడా బదిలీ వేటు పడింది.

తాజాగా వచ్చిన వారు కూడా అదే బాటలో ఉన్నారని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకునే పనిలో ఉన్న అధికారుల తీరుతో కథనంపై ఆరాతీస్తున్నట్లు తెలిసింది. త్వరలోనే అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీకి వారు నోటీసులు పంపనున్నట్లు తెలుస్తోంది.


సున్నం చెరువు వద్ద ఆందోళన చేస్తున్న బీజేపీ, వీహెచ్‌పీ కార్యకర్తలు


ఆంజనేయస్వామికి ఆలయం ఎదుట ఏర్పాటు చేసి బోర్డు

ఆంజనేయ స్వామి ఆలయం తొలగించొద్దు

అల్లాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సున్నం చెరువు సుందరీకరణ పేరుతో చెరువు పరిసరాల్లోని ఆంజనేయస్వామి పురాతన ఆలయాన్ని తొలగించవద్దంటూ పలు ప్రజా సంఘాలు గురువారం ఆందోళన కు దిగాయి. తాము సుందరీకరణకు వ్యతిరేకం ఓబీసి మోర్చా మేడ్చల్ జిల్లా ప్రతినిధి పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గతంలోనే ఆలయం జోలికి వెళ్లం అంటూ హైడ్రా అధికారులు ఇచ్చిన హామీని ఆయన గుర్తు చేశారు. దీంతో అధికారులు ఆలయం పరిసరాల చెంతకు రాకుండా వెళ్లినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మూసాపేట కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్ యాదవ్, వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, బోరబండ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలాకి కిషోర్, నేత చింటూ, యువ మోర్చా నేత గణేష్ రెడ్డి పాల్గొన్నారు.


మూసాపేట కార్పొరేటర్ మహేందర్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?

కూకట్‌పల్లి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్‌కు రావాల్సిన నిధుల మంజూరులో జాప్యమెందుకు జరుగుతుందని జీహెచ్ఎంసీ స్టాడింగ్ కమిటీ సమావేశంలో మేయర్‌ను నిలదీస్తే కార్పొరేటర్‌లను బలవంతంగా అరెస్ట్ చేస్తారా అని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ మండిపడ్డారు. గురువారం జీహెచ్ఎంసీలో నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో పలు సమ్యలను లెవనెత్తారు. కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న నిధులను అన్ని డివిజన్లకు సమానంగా ఎందుకు పంచడం లేదని మేయర్‌ను బీజేపీ కార్పొరేటర్లు ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ బడ్జెట్ కేవలం పత్రికలకే పరిమితమవుతున్నదని, ప్రజా సంక్షేమం కోసం ఖర్చుచేసే నిధులను ప్రజలకు కూడా వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాలను సమావేశంలో నిలదీసిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, సరూర్‌నగర్ కార్పొరేటర్ శ్రీవాణిలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాజీవ్‌గాంధీనగర్, అల్లాపూర్‌లో పాదయాత్ర

అల్లాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ గురువారం అల్లాపూర్ డివిజన్‌లోని రాజీవ్‌గాంధీనగర్, సఫ్దర్‌నగర్‌లలో పర్యటించారు. అక్కడి ముస్లిం గ్రేవ్ యార్డును పరిశీలించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచించామని తెలిపారు.


కేపీహెచ్‌బీలో విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న కల్వకుంట్ల కవిత, సుకుమార్ రావు, వరిష్ఠ

కేపీహెచ్‌బీలో కల్వకుంట్ల కవిత ప్రచారం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలు, ఆన్‌లైన్ బెట్టింగ్‌కు విద్యార్థులు బానిస కావద్దని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లిలో జాగృతి జనం బాటలో పాల్గొనేందుకు వెళ్తున్న ఆమె దారిలో ఉండగానే కేపీహెచ్‌బీలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. తెలంగాణ జాగృతి సీనియర్ వెరిచర్ల సుకుమార్ రావు, టీజీఎస్ రాష్ట్ర విద్యార్థి కార్యదర్శి పెద్దిరాజు వరిష్ఠ ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె విద్యార్థులతో కలిసి సే నో డ్రగ్స్, సే నో టు బెట్టింగ్ ప్లకార్డులు చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు.

తులం బంగారం హామీ నీటి మూటేనా..?

షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మాధవరం

కూకట్‌పల్లి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నగదు ప్రోత్సాహకంతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ నీటిమూటేనా అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం బాలానగర్ తహసీల్దార్ కార్యాలయంలో కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మందాడి శ్రీనివాస్‌రావులతో కలిసి 67 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో నాటి సీఎం కేసీఆర్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు లక్షా పదహారువేల రూపాయలు ఇచ్చారన్నారు. కానీ, ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఈ పథకాల కింద డబ్బుతో పాటు తులం బంగారం ఇస్తామని బూటకపు మాటలు చెప్పి ప్రజలను ప్రలోభాలకు గురిచేశారన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా తులం బంగారం హామీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావుతో కార్పొరేటర్లు

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు

కమలమ్మ కన్నుమూత

మమతా మెడికల్ కాలేజీకి పార్థీవ దేహం అందజేసిన కుటుంబ సభ్యులు



మియాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సమైక్య కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలు, నిజాం వ్యతిరేక తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కొండకింది కమలమ్మ (90) పార్థీవ దేహాన్ని ఆమె కుటుంబ సభ్యులు వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం మమతా మెడికల్ కాలేజీకి అప్పగించారు. కమలమ్మ నల్గొండ జిల్లా నేటి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నాముల గ్రామంలో జన్మించారు. ఆమెకు శోభనాద్రిపురం వాస్తవ్యులు కొండకింది శ్రీనివాసరెడ్డితో వివాహం జరిగింది. శ్రీనివాసరెడ్డి కమ్యూనిస్ట్ పార్టీ సభ్యులుగా ఉండి నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. వీరి వివాహం తర్వాత ఆమె కూడా పోరాటానికి మద్దతుగా నిలిచి పరోక్షంగా, ప్రత్యక్షంగా సహాయ సహకారాలందించారు. వీరికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు.

పాల వ్యాన్ ఢీకొని హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు

డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు పరీక్షల్లో వెల్లడి

మియాపూర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి పాల వ్యాన్ నడపడమే కాకుండా జాతీయ రహదారిపై విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్‌ను ఢీకొట్టగా గాయల పాలైన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మియాపూర్ మదీనాగూడ జాతీయ రహదారిపై జీఎస్ఎం మాల్ ఎదుట అర్ధరాత్రి కారు డివైడర్‌ను ఢీకొని ఆగిపోయింది. దీంతో అక్కడ ట్రాఫిక్ ఆగిపోయింది. ఆ సమయంలో మియాపూర్ పీఎస్‌లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఖలీముద్దీన్ మరో కానిస్టేబుల్‌తో కలిసి సంఘటన స్థలానికి వెళ్లాడు. అక్కడ రోడ్డుపై కారును తొలగిస్తూ, ట్రాఫిక్ సరిచేస్తూ ఫొటోలు తీస్తున్నాడు. అదే సమయంలో వికారాబాద్ నుంచి మూసాపేటకు వెళ్తున్న పాల వ్యాన్ వేగంగా దూసుకు వచ్చి హెడ్ కానిస్టేబుల్ ఖలిముద్దీన్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఖలీముద్దీన్‌కు తీవ్ర గాయాలుకాగా అప్రమత్తమైన పోలీసులు ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించారు. పాల వ్యాన్ డ్రైవర్ దేవిరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడికి వైద్య పరీక్షలు నిర్వహించగా రీడింగ్ 246 పాయింట్లు వచ్చింది. దాంతో మద్యం మత్తులో వాహనం నడిపినట్లు పోలీసులు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు.


సామూహిక శ్రీమహాలక్ష్మీ యాగంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ఆలయకమిటీ ప్రతినిధులు

ఘనంగా సామూహిక మహాలక్ష్మీ యాగం

రాయదుర్గం,నవంబరు20 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్‌రోడ్ సెవెన్‌హిల్స్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్తీక అమావాస్య సందర్భంగా సామూహిక శ్రీమహాలక్ష్మీ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వీరవల్లి నాగవెంకట సత్యనారాయణ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఆస్పత్రి చైర్మన్, చీఫ్ కార్డియాలజిస్టు, ఎలెక్ట్రోఫిజియాలజిస్టు ప్రొఫెసర్ డా.వీఎస్ రామచంద్ర, వైద్యులు

విజయవంతంగా ఇంప్లాంటేషన్

గచ్చిబౌలి, నవంబరు20 (ఆంధ్రజ్యోతి): భారతీయ కార్డియాక్ రంగంలో శ్రీశ్రీహోలిస్టిక్ హాస్పిటల్ మరో కీలక మైలురాయి సాధించిందని ఆస్పత్రి చైర్మన్, చీఫ్ కార్డియాలజిస్టు, ఎలెక్ట్రోఫిజియాలజిస్టు ప్రొఫెసర్ వీఎస్ రామచంద్ర అన్నారు. దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక తరం అవ్వియా ఎడ్జ్ సీఆర్‌టీపీ క్యూపీ కార్డియాక్ రిథమ్ పేసింగ్ డివైస్‌ను విజయవంతంగా ఇంప్లాట్ చేశామని పేర్కొన్నారు. ఈ పరికరంలో ఉన్న ఆటో ఎంఆర్ఐ సాంకేతికత, ఫిజియోలాజికల్ పేసింగ్ పరంగా అభివృద్ధి సాధించిందన్నారు. ఆటో ఎంఆర్ఐ ఉన్నత సదుపాయాలతో రోగులకు వ్యక్తిగత సురక్షిత కార్డియోక్ థెరపీ అందించగలగడం, వారికి దీర్ఘకాలం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కన్సల్టెంట్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ శ్వణ్ పెరవాలి, డా.నీలేశ్ చైతన్యరెడ్డి ఉన్నారు.

ఆటో-ఎంఆర్ఐ టెక్నాలజీ సహాయంతో ఎటువంటి ప్రత్యేక ప్రోగ్రామింగ్ అవసరం లేకుండా 24/7 ఎంఆర్ఐ సేఫ్టీ కల్పిస్తోంది. దీని వల్ల హృదయ సంబంధిత డివైస్‌పై ఆధారపడే రోగులకు మరింత సౌకర్యం లభిస్తుందని వైద్యులు చెబుతున్నారు.